ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 06.04.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. శాసన సభ ఎన్నికల జరగనున్న నాలుగు రాష్ట్రాలు ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. ప్రధానమంత్రి బిజేపి సీనియర్ నాయకుడు నరేంద్ర మోదీ ఈ రోజు అస్సాం లో ప్రచారంలో పాల్గొంటున్నారు.
2. రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన సభ్యులు ఈ రోజు ప్రమాణ స్వీకారం చేశారు.
3. ఈ రోజు భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియచేశారు. .
4. ఐపిఎల్ క్రికెట్ లో ఈరోజు కోల్ కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ తో ఈడెన్ గార్డెన్ లో తలపడుతుంది.

--------------------------------

**REV. DAY PM - ASSAM VISIT(EARLY)**

నాలుగు రాష్ట్రాలు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారం తారా స్థాయికి చేరుకుంది. ఈరోజు అస్సాంలోని బార్పేటలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగించిన బిజెపి సీనియర్ నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బిజెపి దీర్ఘకాలిక దార్శనికతతో పనిచేస్తుందని పేర్కొన్నారు. వికసిత అస్సాం లక్ష్యంతో పాటు, వికసిత భారత్ అనే విస్తృత లక్ష్యం కోసం కూడా బిజెపి కృషి చేస్తోందని అన్నారు.

**S/B – PM MODI**

గత పదేళ్లు అస్సాంలో శాంతి సామరస్యాన్ని నెలకొల్పడానికి అంకితమయ్యాయని, రాబోయే సంవత్సరాల్లో అస్సాం అభివృద్ధిని మరింతగా విస్తరిస్తామని ఆయన చెప్పారు. 'దేశమే ప్రథమం' అనే మంత్రంతో తమ పార్టీ భారత మాత సేవలో నిమగ్నమై ఉందని ప్రధానమంత్రి

తెలిపారు. ఏప్రిల్ 9న ఒకే విడతలో జరగనున్న పోలింగ్‌కు ముందు తుది దశలో బిజెపి ప్రచారానికి ఊపునిచ్చేందుకు ప్రధానమంత్రి పర్యటన అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంది. అస్సాంలో బిజెపి కాంగ్రెస్ పార్టీలకు చెందిన అగ్రనేతలు భారీ బహిరంగ సభల్లో ప్రసంగించారు. బిజెపి సీనియర్ నేత సర్బానంద సోనోవాల్ ధేమాజీలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ, గత కాంగ్రెస్ ప్రభుత్వాలు అక్రమ వలసలను భూ ఆక్రమణలను ప్రోత్సహించాయని ఆరోపించారు. బిజెపి నాయకుడు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ బొంగైగావ్, పలాష్‌బరి గోపాల్‌పారాలో జరిగిన ర్యాలీలలో ప్రసంగించారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ బిశ్వనాథ్ గోలాఘాట్‌లలో ర్యాలీలు నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన కీలక హామీలను నెరవేర్చడంలో బిజెపి విఫలమైందని ఆయన విమర్శించారు.

## S/B – RAHUL GANDHI

ప్రధాన మంత్రి నిన్న పశ్చిమ బెంగాల్ లోని కూచ్ బీహార్లో బిజేపి తరపున ప్రచారం ప్రారంభించారు.  వోటర్లను ప్రసన్నం చేసకునేందుకు రాజకీయ పార్టీలు ర్యాలీలు నిర్వహిస్తూ, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు.  రాష్ట్రం లో టిఎంసి ప్రభుత్వం శాంతిభద్రతలను నిర్వీర్యం చేస్తుందని మోదీ ఆరోపిస్తూ, తాము అధికారం లోకి వచ్చాక రాష్ట్రంలో భయాన్ని పారదోలుతామన్నారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని ఓడించేందుకు కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా బిజేపి కి భారీ లక్ష్యాన్ని నిర్దేశించారు. మరో వైపు ముఖ్య మంత్రి మమతా బెనర్జీ తమ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఉటంకిస్తూ వారిపై వచ్చిన ఆరోపణలను తిప్పికొట్టారు. రాష్ట్రంలో బిజేపి అశాంతిని సృష్టిస్తూ, విభజన రాజకీయాలు చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. **సరహద్దు జిల్లలైన మాల్డా, ముర్షిదాబాద్లో  గణనీయమైన ఓట్ల శాతంతో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపడానికి కాంగ్రెస్ పార్టీ వ్యూహం రచించింది. కాంగ్రెస్ పార్టీ గెలుపు అవకాశాల్ని బలోపేతం చేయడానికి అధిర్ రంజాన్ చౌదరి, మాజీ టిఎంసి రాజ్యసభ సభ్యుడు మౌసమ బెనజీర్ నూర్ లాంటి ప్రముఖ నాయకుల్ని ఎన్నికల బరిలో నిలుపుతున్నారు. పశ్చిమ బెంగాల్ లో రాజకీయ ఘర్షణలు నెలకొన్న నేపథ్యంలో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించడానికి**

**పెద్ద ఎత్తున సాయుధ బలగాలను మోహరిస్తున్నారు.**

**NSD**

**----------------------------------**

**RS-OATH**

రాజ్యసభ చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు ఎగువ సభకు కొత్తగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కేంద్ర సహాయ మంత్రి రాందాస్ అథవాలే సీనియర్ ఎన్‌సిపి (SCP) నాయకుడు శరద్‌చంద్ర పవార్ రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిద్దరూ మహారాష్ట్ర నుండి తిరిగి సభకు ఎన్నికయ్యారు. వీరితో పాటు సంతృప్ మిశ్రా, మన్మోహన్ సామల్, డాక్టర్ జ్యోతి నాగనాథ్ వాఘ్మారే, రామ్‌రావ్ సఖారామ్ వడ్కుటే ఇతర కొత్తగా ఎన్నికైన సభ్యులచే కూడా రాజ్యసభ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేయించారు.

**NSD**

**----------------------------------**

**PM HM - BJP FOUNDATION**

**ఈరోజు** బిజెపి 47వ స్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా, బిజెపి అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా ఇతర అగ్రనేతలు పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. 'దేశమే ప్రథమం' (India First) అనే సూత్రంతో సమాజ సేవలో తమ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని మోదీ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. బిజెపి కార్యకర్తలు తమ నిస్వార్థ సేవకు, తిరుగులేని అంకితభావానికి సుపరిపాలన పట్ల ఉన్న నిబద్ధతకు పేరుగాంచారని ఆయన కొనియాడారు. దశాబ్దాలుగా పార్టీ ఎదుగుదలలో కీలక పాత్ర పోషించిన అసంఖ్యాక కార్యకర్తల త్యాగాలను కృషిని మోదీ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

పార్టీ వివిధ రంగాలలో తన కీలక తీర్మానాలను నెరవేర్చిందని, భారతీయ సంస్కృతి చారిత్రక ప్రాభవాన్ని మూలాలను పునరుద్ధరించడానికి కృషి చేస్తోందని, ఇది దేశ నిర్మాణం పట్ల పార్టీకి ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అమిత్ షా అన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు అధ్యక్షుడు నితిన్ నబిన్ 'దేశమే ప్రథమం' అనే సూత్రానికి కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు వికసిత భారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పూర్తి శక్తితో కలిసి

పనిచేయాలని పిలుపునిచ్చారు.

**NSD**

---------------------------------

**SC-PEMA KHANDU**

అరుణాచల్ ప్రదేశ్ లో ప్రభుత్వ కాంట్రాక్టుల కేటాయింపుల్లో అవినీతి ఆరోపణలపై ప్రాథమిక విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు CBIని ఆదేశించింది. ముఖ్యమంత్రి పెమా ఖండూ  ఆయన బంధువులకు సంబంధించిన కంపెనీలపై ఈ ఆరోపణలు వచ్చాయి. 16 వారాల్లో దర్యాప్తు నివేదిక సమర్పించాలని కోర్టు సీబీఐని ఆదేశించింది. పూర్తి స్థాయి స్వతంత్ర దర్యాప్తు అవసరమా లేదా అనేది ఈ నివేదిక ఆధారంగా నిర్ణయిస్తారు. 2015 జనవరి నుండి 2025 డిసెంబర్ మధ్య కాలంలో కేటాయించిన కాంట్రాక్టులపై ఈ విచారణ జరుగుతుంది.

**NSD**

---------------------------------

**IRAN**

నిన్న రాత్రి ఇరాన్ రాజధాని టెహరాన్ పై వరుసగా వైమానిక దాడులు జరిగాయి. రాత్రి జరిగిన పేలుళ్లలో దాదాపు 13 మంది మరణించారు. ఇరాన్ ఒక క్షిపణి హెచ్చరిక జారీచేయగా, షియాల పవిత్ర నగరంగా భావించే కొమ్ లోని నివాస ప్రాంతం లో జరిగిన వైమానిక దాడుల్లో ఐదుగురు మరణించినట్లు ఇరాన్ ప్రభుత్వ దినపత్రిక తెలిపింది.  పశ్చిమ ఆసియాలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో నిరంతర ఇంధన సరఫరాను నిర్ధారించడానికి, సముద్ర కార్యకలాపాలను రక్షించడానికి భారతీయ పౌరులకు సహాయం చేయడానికి ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకుంటోంది. దేశంలో పెట్రోల్, డీజిల్ లేదా ఎల్‌పిజి కొరత లేదని పెట్రోలియం  ఖనిజ వాయువు మంత్రిత్వ శాఖ స్పష్టం చేస్తూ, ప్రజలు ఆందోళనతో వస్తువులను నిల్వ చేసుకోవద్దని కోరింది. ప్రభుత్వం 5 కిలోల చిన్న ఎల్‌పిజి (LPG) సిలిండర్ల విక్రయాన్ని ముమ్మరం చేసింది. గుర్తింపు కార్డులను చూపడం ద్వారా వీటిని ఎల్‌పిజి పంపిణీ కేంద్రాల వద్ద నేరుగా కొనుగోలు చేయవచ్చు.

**NSD**

---------------------------------

**IMD WEATHER**

ఈరోజు అరుణాచల్ ప్రదేశ్, తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి కారైకాల్‌లలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (IMD) అంచనా వేసింది. బీహార్, జార్ఖండ్  పశ్చిమ రాజస్థాన్‌లలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వానలు పడే అవకాశం ఉంది. అలాగే అస్సాం, మేఘాలయ, ఛత్తీస్‌గఢ్, తూర్పు రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ లో గంగానది పరివాహక ప్రాంతాలు, ఒడిశా విదర్భ ప్రాంతాలలో ఈరోజు ఉరుములు, మెరుపులతో పాటు బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ సంస్థ అంచనా వేసింది. దేశంలోని వాయువ్య ప్రాంతాలలో ఈరోజు గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుండి 4 డిగ్రీల సెల్సియస్ వరకు పెరగవచ్చని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------------------

**IPL**

ఐపిఎల్ క్రికెట్‌లో, నిన్న రాత్రి బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 43 పరుగుల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్‌పై విజయం సాధించింది. అంతకుముందు జరిగిన మ్యాచ్‌లో, లక్నో సూపర్ జెయింట్స్ ఐదు వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్ పై విజయం సాధించింది. ఈరోజు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో రాత్రి 7:30 గంటలకు కోల్‌కతా నైట్ రైడర్స్ పంజాబ్ కింగ్స్ జట్లు తలపడనున్నాయి.

**NSD**

---------------------------------

**SHUKLA** **MP-I**
**06.04.2026**

**NABIN - BJP FOUNDATION**

BJP National President Nitin Nabin has greeted to all dedicated workers on the occasion of party's 47th Foundation Day. In a social media

post, Mr Nabin said that the journey from the Jana Sangh era to becoming the world's largest party today is the story of the countless sacrifices, penance, and martyrdom of its workers. He added that on this Foundation Day, the party reaffirms its commitment to the principle of Nation First and called upon everyone to work together with full energy to build a developed India.

**ADITYA/0933 HRS**

**SHUKLA** **MP-I**
**06.04.2026**

**PM HM - BJP FOUNDATION**

Senior BJP leader and Prime Minister Narendra Modi along with other senior BJP leaders incluidng Amit Shah and BJP President Nitin Nabin wished their party workers on BJP's 47th Foundation Day. In a social media post, Mr Modi said that the party has always been at the forefront of serving society, guided by the principle of India First. He added that BJP workers are known for their selfless service, unwavering dedication and deep commitment to good governance. Mr Modi also remembered the countless workers whose dedication and sacrifices have shaped the party's growth over the decades.

Meanwhile, Mr Shah said that the party has fulfilled its key resolutions across multiple sectors and making efforts to revive the historicity and vital essence of Indian culture, reflecting the party's commitment towards nation-building. Mr Nabin reaffirmed party's commitment to the principle of Nation First and called upon everyone to work together with full energy to build a developed India.

**ADITYA/0935 HRS**

**BS** **DP-I** **06.04.2026**

**RS-OATH**

Rajya Sabha Chairman CP Radhakrishnan today administered the oath to the newly elected members of the Upper House. Union Minister of State Ramdas Bandu Athawale and senior NCP (SCP) leader Sharadchandra Pawar took oath as the member of Rajya Sabha. Both leaders are re-

elected to the house from Maharashtra. Rajya Sabha Chairman also administered oath to Santrupt Mishra, Manmohan Samal, Dr Jyoti Nagnath Waghmare, Ramrao Sakharam Wadkute along with other newly elected members.

**<><><>**

**SAKLEN/1152**

**BS DP-I 06.04.2026**

**REV. DAY PM - ASSAM VISIT(EARLY)**

Senior BJP leader and Prime Minister Narendra Modi has said that BJP works with a long-term vision. **Addressing an election rally in Barpeta, Assam today, Mr. Modi said, with the goal of a Viksit Assam, BJP is also working towards the larger vision of a Viksit Bharat.** He said that past ten years were dedicated to establishing peace and harmony in Assam and the coming years will expand Assam's prosperity. The Prime Minister has said that with the mantra of Nation First, the party is all engaged in serving Mother India.

**<><><>**

**NEELAM/ ANI /1157**

**BS DP-I 06.04.2026**

**SC-PEMA KHANDU**

The Supreme Court has asked the Central Bureau of Investigation (CBI) to conduct a preliminary inquiry into alleged irregularities in public contracts allotments by the Arunachal Pradesh government. The allegations involve companies linked to Chief Minister Pema Khandu and his relatives. The Court has given the CBI 16 weeks to submit a report. This report will decide whether a full independent investigation is needed. The inquiry will cover contracts awarded between January 2015 to December 2025. The CBI can also examine contracts outside this period if required.

The Court has also directed the State and its concerned department to cooperate with the CBI and shall make available all relevant records within four weeks. It shall ensure that no record is destroyed. Further, the Chief Secretary shall appoint a nodal officer within one week to coordinate with the CBI. Petitioners allege that contracts and tenders were awarded to firms linked to the Chief Minister, his spouse, mother, and nephew. Senior

Advocate Prashant Bhushan who appeared for the petitioner, alleged that contracts worth one thousand 270 crores rupees were illegally allotted to the Chief Minister's kin.

**<><><>**

**NEELAM/NET/1140**

**BS:: KAMINI DP-I 06.04.2026**

**AMIT SHAH-FOUNDATION DAY**

In Keralam, senior BJP leader and Union Home Minister Amit Shah hoisted the BJP flag at the state headquarters, Mararji Bhavan, Thiruvananthapuram, on the occasion of BJP Foundation Day. Floral tributes were also paid at the memorials of great leaders Shyama Prasad Mukherjee, Deendayal Upadhyaya, and KG Marar. State BJP President Rajiv Chandrasekhar was also present during the function.

**<><><>**

**Smithy M**

**Palluruthy/Thiruvananthapuram/MAIL/1141 HRS**

**SHUKLA MP-I 06.04.2026**

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) forecast heavy Rainfall at isolated places over Arunachal Pradesh, Coastal Andhra Pradesh, Kerala, Mahe, Tamil Nadu, Puducherry and Karaikal today. According to IMD, Bihar, Jharkhand and West Rajasthan are likely to experience thunderstorms accompanied by hailstorms at isolated places. The weather agency has also predicted thunderstorms accompanied by lightning and gusty winds conditions over over Assam, Meghalaya, Chhattisgarh, East Rajasthan, Gangetic West Bengal, Odisha and Vidarbha during the day. The weather agency has predicted a rise in maximum temperatures by 2 to 4 degree celcius over the northwest parts of the country for the day.

**ADITYA/0713 HRS**